## భూ వివాదాలను పరిష్కరించాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష



2లో


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 18 జులై, 2025 | పేజీలు :08


# మాజీ సర్పంచుల మనోవేదన సర్కారుకు పట్టదా?

జిల్లాలో రూ.300 కోట్ల మేరకు పెండింగ్ బిల్లులు

ఆందోళనలకు సిద్ధమవుతున్న మాజీ సర్పంచులు

బిల్లులు చెల్లించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్




2లో

పెండింగ్ నిధుల పట్ల మాజీ సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. వారి ఆవేదనను కనీసం సర్కారు పట్టింపు లేకుండా చేస్తోందని వాపోతున్నారు. పెండింగ్ బిల్లులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులకు దారితీస్తుండడంతో మాజీ సర్పంచులంతా ఏకమయ్యారు. రాజకీయాలకతీతంగా పనిచేసిన సర్పంచులు ఐదేండ్ల పదవీకాలంలో ప్రభుత్వం అందించిన సూచనలు, ఆదేశాల మేరకు గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.




# పర్వదినాలకు ప్లాస్టిక్ వాడొద్దు

## గవర్నర్ జిష్టుదేవ్ వర్మ

**ప్రజాపక్షం/కొహెడ:** పర్వదినాలకు ప్లాస్టిక్ వాడొద్దు అని గవర్నర్ జిష్టుదేవ్ వర్మ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడ మండల కేంద్రంలోని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమునకు గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభ ప్రాంగణంలో వన మహోత్సవంలో భాగంగా గవర్నర్ జిష్టుదేవ్ వర్మ మొక్కలు నాటారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి తండ్రి జ్ఞాపకార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గవర్నర్ జిష్టు దేవ్ వర్మ మాట్లాడుతూ మావవ సేవ చేసే అవకాశాలు జీవితంలో అరుదుగా వస్తాయని అన్నారు.స్టీల్ బ్యాంకు కార్యక్రమం చిన్న పనే అయిన అది భవిష్యత్తు తరాలకు మంచి చేస్తుందన్నారు.ఆరోగ్య సంరక్షణ కోసం చేపట్టిన స్టీల్ బ్యాంక్ ప్రభావం ఆటో మొబైల్, ఐటీ విప్లవం కంటే గొప్పదన్నారు.మహిళా సంఘాల ప్రతినిధులకు వడ్డీ లేని రుణాలు రూ.28.96 కోట్లు చెక్కులను గవర్నర్ జిష్టు దేవ్ వర్మ చేతుల మీదుగా మంత్రులు అందజేశారు.పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకు కిట్లను అందజేశారు. మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ దూరం పెడితే అనారోగ్యాలను దూరం పట్టినట్టే అని, హుస్నాబాద్ నియోజక వర్గ పరిధిలోని 270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్‌ల పేరిట 74 వేల రైస్ ప్లేట్, గ్లాస్‌లను వివిధ రకాల స్టీల్ వస్తువులను అందజేస్తున్నట్లు తెలిపారు.340 హోటల్ 40 చొప్పున 34 వేల గ్లాస్ అందజేసినట్లు వెల్లడించారు. ఇక నుండి పెళ్ళిళ్ళు, శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, దివ్యా దేవరాజన్ సేర్ఫ్ సీఈవో, దాన కిషోర్, కలెక్టర్‌లు హైమవతి, పమేలా సత్పతి స్నేహ, శబరిష్, అధికారులు పాల్గొన్నారు.




## ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచేందుకు

# చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయిల్ పామ్ పంటల సాగుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం లో భాగంగా జిల్లాకి 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు.అయిల్ పామ్ సాగుకి నీటి వసతి ఉన్న రైతులను గుర్తించి,ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలన్నారు.చిన్న,సన్నకారు రైతులను ఉపాధిహామిలో అర్హులైన రైతులను గుర్తించి పామ్ అయిల్ పంటపై అవగాహనా కల్పించాలని సూచించారు. భారతదేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని,తదనుగుణంగా రైతులు అధునాతన పంటలను సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆయిల్ పామ్ పంటల సాగు రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందన్నారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు తరువాయి 2లో

# మాజీ సర్పంచుల మనోవేదన సర్కారుకు పట్టదా?

**ప్రజాపక్షం/గంగాధర:** పెండింగ్ నిధుల పట్ల మాజీ సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. వారి ఆవేదనను కనీసం సర్కారు పట్టింపు లేకుండా చేస్తోందని వాపోతున్నారు. పెండింగ్ బిల్లులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులకు దారితీస్తుండడంతో మాజీ సర్పంచులంతా ఏకమయ్యారు. రాజకీయాలకతీతంగా పనిచేసిన సర్పంచులు ఐదేండ్ల పదవీకాలంలో ప్రభుత్వం అందించిన సూచనలు, ఆదేశాల మేరకు గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, మన ఊరు మన బడి, వైకుంఠదామం, రైతు వేదిక, మిషన్ భగీరథ, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతివనం, వీధి లైట్ల నిర్వహణలాంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 1200 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉండగా కరీంనగర్ జిల్లాలోని 310పైగా గ్రామపంచాయతీల్లో రూ. 118 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్కో మాజీ సర్పంచికి రూ.5 నుంచి 50 లక్షలు వరకు పెండింగ్ బిల్లులున్నాయి. తెలంగాణ గ్రామాల్లో జరిగిన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కొన్ని గ్రామ పంచాయతీలకు ఉత్తమ గ్రామ పంచాయతీలకుగా అవార్డులను సైతం అందించారు.

**ఆత్మహత్యలు చేసుకుంటే స్థానిక ఎన్నికలా?**

బకాయిలో ఉన్న బిల్లులు రాక ఒక పక్క మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే మరో పక్క ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందంటూ మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ సర్పంచులకు బిల్లులు అందిస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీని విస్మరించి కాలయాపన చేస్తుందని ఆరోపిస్తున్నారు. ఇరవై నెలలుగా గ్రామ పంచాయతీలకు బకాయి బిల్లులు చెల్లించకుండా మాజీ సర్పంచులను ప్రభుత్వం మనోవేదనకు గురిచేయడం సరైన పద్ధతి కాదని వాపోతున్నారు. గ్రామాలను అభివృద్ధిపరంగా ముందుకు తీసుకెళ్లేందుకు తాము ఎంతో కృషి చేశామని చెబుతున్నారు. అభివృద్ధి పనుల కోసం చేసిన అప్పులతో సహా వడ్డీని కడ్డీని కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేసి తమ కుటుంబాలను రోడ్డుపాలు కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



**బిల్లులు చెల్లించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి**

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు, గ్రామాల్లో అభివృద్ధి జరిగితే దేశం అభివృద్ధి చెందుతుందంటారు. కానీ ప్రథమ పౌరులుగా పల్లెలను అభివృద్ధి దిశగా నడిపించిన తమకు గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. దాదాపు రూ.50 లక్షల వరకు అప్పులు చేసి మా గ్రామంలో పనులు చేశాం. కానీ ప్రభుత్వం ఇప్పటివరకు పెండింగ్ బిల్లులు చెల్లించలేదు. ప్రభుత్వం వెంటనే బకాయి బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుంది.

**సాగి రమ్య మహిపాల్‌రావు,**
**మాజీ సర్పంచ్ బూరుగుపల్లి, గంగాధర**



**బకాయిలు చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యం**

శ్రీమల్ల మేఘరాజు, మాజీ సర్పంచ్, వెంకటాయపల్లి, గంగాధర

నేను సర్పంచ్ పదవీకాలంలో మా గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి రూ.18 లక్షల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. పనులు పూర్తి చేసి ఏళ్లు గడుస్తున్నా బిల్లులు బకాయి ఇవ్వకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఇలాగే కొనసాగిస్తే అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుంది.

## సయ్యద్ ఉమర్ షావలి దర్గా ఉత్సవాలు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో హజ్రత్ సయ్యద్ ఉమర్‌షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. ఈ సంధర్భంగా పెద్దపల్లి జిల్లా గోధావరిఖని 8 ఇంక్లైన్ కాలనీ నుంచి గంధం, సయ్యద్ నయూం బాబా, సయ్యద్ షమీమ్ బాబా ఆద్వర్యంలో నాగపూర్ దర్గా నుంచి చాదర్లు రానున్నాయి. ఇంటి వద్ద దర్గాకు గంధం రాత్రి ఏడు గంటలకు ఊరేగింపుతో తీసుకువస్తారని అధ్యక్షుడు మహమ్మద్ మహమూద్ పేర్కొన్నారు. అనంతరం హజ్రత్ సయ్యద్ ఉమర్ షావలి సమాధికి గంధం సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఉరుసు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు భోజన సదుపాయం కల్పించినట్లు ఆలయ అధ్యక్షులు తెలిపారు. జులై 20న దీపారాధన కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. దర్గా అధ్యక్షుడు మహమ్మద్ మహమూద్, ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇంతియాజ్, మస్జిద్ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్, మస్జిద్ సెక్రటరీ మహమ్మద్ మహమూద్, మస్జిద్ గౌరవ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, మస్జిద్ కోశాధికారి మహమ్మద్ రెహమాన్, మస్జిద్ జనరల్ సెక్రటరీ సాదిక్ ఆద్వర్యంలో ఉరుసు ఉత్సవాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## సర్పంచుల మహాధర్నాకు తరలిరావాలి

**ప్రజాపక్షం/గంగాధర:** సర్పంచులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాకు జిల్లాలోని అన్ని గ్రామాల తాజా మాజీ సర్పంచులందరూ తరలిరావాలని జిల్లా సర్పంచుల జేఏసీ అధ్యక్షుడు జోగు లక్ష్మి రాజం(సాగర్) పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడం వల్ల సర్పంచులు ఆత్మహత్యాయత్నం చేసుకునే విధంగా చేసుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. పెండింగ్ బిల్లులు సాధించుకోవడం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

## ప్రముఖ కవి గాయకుడు గసికంటి కుమార్‌కు ఘనసన్మానం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన సింగర్ గసికంటి కుమార్ ఎన్నో పాటలు పాడుతూ రాస్తూ రాణిస్తున్నారు. అద్భుతంగా పాటలు పాడుతుండడంతో పలువురు ఆయనకు అభినందనలు వెల్లువెత్తిస్తున్నారు. ఈ మేరకు గసికంటి కుమార్ ఇటీవల తాను దేవత మూర్తి మావురాల ఎల్లమ్మ బోనాలపై పాటలు రచించడంతో పాటు ప్రముఖ సింగర్ మంగ్లీచేత అద్భుతంగా పాడించి తనతో సైతం నృత్యం చేసి యూట్యూబ్‌లో వీడియో విడుదల చేశారు. వీడియో వైరల్‌గా మారడంతో పలువురు ప్రముఖులు కుమార్‌ను అభినందిస్తున్నారు. గురువారం చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి గసికంటి కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. సింగర్, రచయితగా గసికంటి కుమార్ అద్భుతంగా రాణించడం చొప్పదండితో పాటు జిల్లాకు గర్వకారణంగా చెప్పుకొచ్చారు. కళారంగంలో ఆయన ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. మావురాల ఎల్లమ్మ బోనాలపై ఆయన పాడిన పాట ప్రస్తుతం వైరల్‌గా మారడం మంచి పరిణామమని తెలిపారు. భవిష్యత్తులో కుమార్ మరిన్ని అద్భుతమైన పాటలు పాడుతూ గొప్పగా రాణించాలని ఆకాంక్షించారు. సినీ రంగంలో అడుగుపెట్టి సుస్థిరమైన సంపాదించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, ముద్దం తిరుపతి, ఈర్ల స్వామి, పెరుమాండ్ల గంగయ్య, వొల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్, ముద్దసాని గంగన్న, రవీందర్, చందు, అనిల్, జనార్ధన్, పాషా, కొట్టె అశోక్, చీకట్ల కుమారస్వామి, కుందేళ్ల బాలకిషన్, కళ్లెం రవీందర్‌రెడ్డి, బూస భీమన్న, మామిడి శ్రావణ్, ఈర్ల కుమార్, పరుశరామ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సింగసాని ఓదెలు, దీకొండ రాజు, మావురపు రాములు, పొగాకుల లచ్చన్న, తదితరులున్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** 2025–26 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ,తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జూలై 26 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని , వీటిలో 3 సీట్లు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయబడ్డాయని తెలిపారు.మూడవ తరగతిలో ఎరుకుల బాలురకు ఒకటి,ఐదవ తరగతిలో గోండు నాయక్ బాలురకు ఒక సీట్ పెండింగ్ ఉందని వీటికోసం ప్రస్తుతం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూలై 26 లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## భూ వివాదాలను పరిష్కరించాలి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ వివాదాలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి అటవీ శాఖ అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని , చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. అటవీ శాఖ, రెవెన్యూ శాఖ మధ్య ఉన్న భూ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా నూతనంగా అటవీ ఆక్రమణలకు తావు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు.అటవీ భూములు, పట్టా భూములకు పక్కాగా డిమార్కింగ్ చేయాలని అన్నారు.

మండలంలో తహసిల్దార్ తో అటవీ అధికారులు భూముల రికన్సిలేషన్ చేయాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా భూములలో సాగు చేసుకునే వారి ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్ , జిల్లా అటివి శాఖ అధికారి శివయ్య,అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఆర్థిక పోత్సాహకం తోపాటు అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తుంది అన్నారు.ఆయిల్ పామ్ పంటకు అనుబంధంగా ఇతర పంటలను కూడా పండించవచ్చునని అన్నారు.ఇతర పంటలతో పోల్చితే ఆయిల్ పామ్ సాగు తక్కువ పెట్టుబడి,తక్కువ ఎరువులు,తక్కువ కూలీలు అవసరమవ్వడమే కాకుండా,చీడపీడల ముప్పు కూడా తక్కువగా ఉండి,లాభాలు కూడా అధికంగానే ఉంటాయన్నారు.పంట ప్రారంభం నుంచి మూడు సంవత్సరాల పంట నిర్వహణకు అవసరమయ్యే అన్ని అంశాలలో ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు.అధికారులంతా మండలాల వారీగా రైతు వేదికలలో రైతు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి,ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలను వివరించాలని ఆదేశించారు.రైతులకు ఆయిల్ పామ్ పంటల సాగుపై ఎటువంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేయాలని చెప్పారు.ఉపాధి హామీ పనుల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వించే కార్యక్రమం చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు సహకారం అందింవ్వాలని తెలిపారు.అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ ఉద్యాన దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సమావేశంలతో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ,జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్,ఇన్ చార్జి డిఆర్డివో శ్రీనివాస్,వ్యవసాయ,ఉద్యాన శాఖల అధికారులు,ప్రియునిక్ కంపెనీ డీజీఎం,క్షేత్రస్థాయి ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల అర్బన్ మున్సిపాలిటీ పరిధిలో డ్రైవ్ క్లీనింగ్ శానిటేషన్‌లో భాగంగా విస్కృత పనులను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సందర్శించారు. గురువారం జగిత్యాల అర్బన్‌లో ఎల్ ఎల్ గార్డెన్ వెనకాల 27వ వార్డు నాలా సమస్యల గురించి పరిశీలించారు. వాటర్ సరిగా వెళ్లుందా లేదా ఇల్లీగల్ అక్రమ కట్టడాలు ఉన్నట్లయితే కోర్టు ద్వారా నోటీసులు జారీచేయాలని నీటిపారుదల శాఖకు రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశించారు. ధరూర్ క్యాంప్ రామాలయం దగ్గర రోడ్ ప్రమోషన్ అయిన దానిని పరిశీలించి ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. జగిత్యాల మున్సిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద నగరంలో వ్యర్థ నివారణ, డ్రెయిన్, వాగులు, ప్రభుత్వ భూముల శుభ్రపరిచేపనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. రామాలయం పక్కన ఉన్న ప్రభుత్వ భూములు (18వ వార్డు), పెద్ద నాలా, ఎస్ఆర్ఎస్పి కాలువ వద్ద (1వ వార్డు), శంకులపల్లి (14వ వార్డు), సోడా సెంటర్ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రెయిన్‌లు,వాగులు, కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేకత చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూధన్, మున్సిపాల్ కమిషనర్ స్పందన, నీటిపారుదల శాఖ ఖాన్ ,జగిత్యాల అర్బన్ ఎంఆర్‌వో రాంమోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య పరీక్షలు అందించాలని జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి అన్నారు.గురువారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. అలాగేప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులుడాక్టర్ అమరేందర్ రావు ని ఆస్పత్రికి సంబంధిత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న నిల్వ మందుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి స్టాక్ రిజిస్టర్‌ను ఫార్మసిస్టు విధిగా పంపించాలని సూచించారు. డాక్టర్ అమరేందర్ రావు, శ్రీనివాస్ తో పాటు ఆస్పత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులు, మీసేవా కేంద్రాలను తనిఖీ చేయండి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి:జిల్లాలోని అన్ని రేషన్ షాపులు, మీ సేవ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి కలెక్టర్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో లోటుపాట్లకు తావు లేకుండా ఉండేందుకు గాను క్షేత్రస్థాయిలో చౌక ధరల దుకాణాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించాలని సూచించారు. అన్ని రేషన్ షాపులలో పక్కాగా నిబంధనలు అమలయ్యేలా సక్రమంగా నిర్వహణ జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మీసేవా కేంద్రాలలో దరఖాస్తుదారుల నుండి నిర్ణీత రుసుము మాత్రమే వసూలు చేయాల్సి ఉంటుందని, అధిక డబ్బులు వసూలు చేసే కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుల నుండి ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ ఎక్కడ కూడా ఫిర్యాదులు రాకూడదన్నారు. కాగా భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తూ పూర్తి పారదర్శకంగా నిబంధనలకనుగుణంగా దరఖాస్తులను పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 14లోగా అన్ని దరఖాస్తులు పరిష్కారమయ్యేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల పురోగతిని అదనపు కలెక్టర్, ఆర్డీఓలు ప్రతిరోజు పర్యవేక్షిస్తారని తాను కూడా క్రమం తప్పకుండా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కొత్త రేషన్‌కార్డులు, కొత్త సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన జరుపాలన్నారు. అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు కాకుండా పక్కాగా వెరిఫికేషన్ చేయాలని సూచించారు. రేటాయితే అర్హులైన ఏఒక్కరి కార్డు కూడా రద్దు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తహసీల్దార్లు స్వయంగా పరిశీలన జరుపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేసుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా జరిగేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడ కూడా ఇందిరమ్మ ఇళ్లకు సేకరించే ఇసుకకు డబ్బులు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అదేసమయంలో ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులపై ఇసుక ఛార్జీల రూపంలో అదనపు భారం పడకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా అర్హులైన వారికి కేటాయించేదుకు వీలుగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, డీసీఎస్ఓ అరవింద్‌రెడ్డి, హౌసింగ్ శాఖ అధికారి నివర్తి, అన్ని మండలాల తహసీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్‌పై కేసు

ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక లోడుతో వస్తున్న టిప్పర్, ట్రాక్టర్‌ను గురువారం రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు రసమల్ల రమేష్, రేవంత్ రెడ్డిలు వేరువేరుగా పట్టుకుని కేసు నమోదు కోసం స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు కోజన్ కొత్తూరు గ్రామ వాసి భాజన్నకు చెందిన టిప్పర్ వర్షకొండ గ్రామ శివారులోని వాగులో నుండి అక్రమంగా ఇసుకను సేకరించి టిప్పర్ ద్వారా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి తరలిస్తుండగా గ్రామ శివారులో ఆర్ఐ రేవంత్ రెడ్డి పట్టుకోగా, మరోక ఇసుక ట్రాక్టర్ మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామవాసి పూజారి సాయిలుకు చెందిన ఇసుక ట్రాక్టర్ అదే మండలంలోని పాత దామరాజు పల్లి గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను లోడ్ చేసుకుని మండల కేంద్రానికి వస్తుండగా ఆర్ఐ రమేష్ పట్టుకున్నారని, ఎస్ఐ అనిల్ కుమార్ పేర్కొన్నారు. పట్టుకున్న రెండు వాహనాలను సీజ్ చేసి వాహనాల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## గురుకులంలో ఫుడ్ పాయిజన్ బాధాకరం

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : లక్ష్మీ పూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులపాఠశాలలో గురువారం ఫుడ్ పాయిజన్‌తో మాత శిశు కేంద్రంలో చికిత్స పొందుతున్న ఐదుగురు విద్యార్థులను బిఆర్ఎస్ నాయకులతో కలిసి జగిత్యాల జిల్లా మాజీ జెడ్పిచైర్ పర్సన్ దావసంత సురేష్ పరామర్శించారు.ఈ సందర్భంగా జిల్లా మాజీ జెడ్పిచైర్ పర్సన్ మాట్లాడుతూ లక్ష్మీ పూర్ గురుకులలో ఫుడ్ పాయిజన్ అవ్వడం చాలా బాధాకరమని,ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఇది వరకు అనేక ఘటనలు జరిగినవి అధికారుల నామమాత్ర తనిఖీలు ఇలాంటి ఘటనలకు నిదర్శనం అని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలను నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని అన్నారు. విద్యార్థుల పనులతో చెలగాటం ఆడకుండా ఇప్పటికైనా సిఎం సమీక్ష సమావేశం నిర్వహించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఉచిత మెగా వైద్యశిబిరం



ప్రజాపక్షం/ఇల్లందకుంట:ఆధునిక జీవనశైలి వల్ల లాభాలకంటే నష్టాలే ఎక్కువగా జరుగుతున్నాయని జమ్మికుంట శ్రీ కార్తికేయ ఆసుపత్రి వైద్యులు ముక్కా శరత్‌బాబు, మౌనికలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఎంతో ప్రీతికరంగా తినే జంక్‌ఫుడ్,నూనెలో తీసిన పధార్థాలు ఒకసారి వాడిన నూనెను పదేపదే వాడడం వల్ల ప్రాణాంతకమైన జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ గుండె జబ్బులు వస్తున్నాయని పేర్కొన్నారు. గురువారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో శ్రీకార్తికేయ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారంతోనే వ్యవహారం అని చెప్పారు. ప్రజలు ఆవిషయంలో ఏది పడితే అది తినకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సిరిసేడు గ్రామ యువ నాయకులు జవ్వాజి కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో వైద్యం చాలా ఖరీదుతో కూడుకున్న వ్యవహారంగా మారిందని, రోగాలు వచ్చిన తర్వాత బాధపడే కంటే అవి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా శుచిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో పబ్బు సుకన్య, బాలవికాస సంస్థ కో ఆర్డినేటర్ స్వాతి, శ్రీకార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ ఐత రమేష్, రాము, అలేఖ్య, శృతితో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి 'చెలిమి' కార్యక్రమం



ప్రజాపక్షం/వీర్నపల్లి:మండల కేంద్రంలోని పిఎంశ్రీఎంపీపీఎస్ పాఠశాలలో "చెలిమిసామాజిక, భావోద్వేగ మరియు మానసిక సంక్షేమం" అనే ప్రత్యేక కార్యక్రమం గురువారం రోజున నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎస్.బాలకృష్ణ (బిఎఎంఎస్, ఎంఎల్‌హెచ్‌పి) విద్యార్థులతో స్వీయ అవగాహన, భావోద్వేగాల నిర్వహణ, సామాజిక అవగాహన, బాధ్యతాయుతమైన నిర్ణయాలు, సంబంధ పరిరక్షణ నైపుణ్యాలు వంటి అంశాలపై చర్చించారు. అలాగే మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల మనోస్థితి ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని, ఇటువంటి కార్యక్రమాలు వారికి స్వీయ నైపుణ్యాలను అభివృద్ధి చేసే దిశగా తోడ్పడుతాయని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల అంతర్ముఖ అభివృద్ధికి "చెలిమి" లాంటి కార్యక్రమాలు అవసరం ఎంతో ఉందని, వారిలో ఆత్మవిశ్వాసం పెరగడానికి ఇది ఒక మేలు చేసే మార్గం అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, రజిత, ప్రవీణ, మౌనిక, మనోజ్, గంగశ్రీ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి: జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు ఎన్ఎస్ఎస్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కళాశాల విద్యార్థులు, మహిళ అధ్యాపక బృందం గోరింటాకు చేతులకు అలంకరించుకొని మురిసిపోయారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ చంద్రయ్య మాట్లాడుతూ అనాదిగా అన్ని మతాల వారు గోరింటాకును ఏదో ఒక సందర్భంలో ఆచారంగా వాడుతున్నారని దానివల్ల అనేక ఉపయోగాలున్నాయన్నారు.అనంతరం హెల్త్ క్లబ్ కో ఆర్డినేటర్ నీరజ మాట్లాడుతూ గోరింటాకు వర్షాకాలంలో సంభవించేఅనేక బ్యాక్టీరియా , ఫంగస్ వల్ల కలిగే చర్మవ్యాధుల నుండి ఉపశమనం ఇస్తుందని జుట్టు నివారణకు, జుట్టు పెరుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎన్ సంగీతారాణి, డి సుజాత, వాసవి, వరప్రసాద్, జమున, జ్యోత్స్న, సునీత, వీణ, రశ్మిత, ఇర్ఫానా, యాస్మిన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనుల్లో నాణ్యతేదీ?



ప్రజాపక్షం/చొప్పదండి : చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు నాణ్యత లోపాన్ని స్పష్టం చేస్తున్నాయి. సంబంధిత మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కొరవడంతో దాదాపు రూ.33 కోట్ల నిధులతో చేపడుతున్న పనులు మట్టిపాలవుతున్నాయి. సెంట్రల్ లైటింగ్ పనుల్లో భాగంగా రోడ్డు వెడల్పు కోసం తీసిన మట్టిని డివైడర్లలో ఉన్న మొక్కల పెంపకం పోస్తున్నారు. మొక్కల కోసం వినియోగించే ఎర్ర మట్టిని వినియోగించకుండా ఎర్ర మట్టి డబ్బును అందులో వేస్తుండడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవంలో చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాల్సిన అధికారులు వాటిని హరించేలా వ్యవహరిస్తుండడం విమర్శలకు దారితీస్తోంది. సెంట్రల్ లైటింగ్ పనులు చేపడుతున్న ప్రాంతాల్లో సూచిక బోర్డులు లేక రాత్రివేళల్లో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఈ ప్రాంతాల్లో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదు. ఇటీవలే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంబంధిత అధికారులను మందలించినా తీరు మారడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

## న్యాయవాదులకు ఘన సన్మానం



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని సెంట్రల్ ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, ప్రభుత్వ న్యాయవాది దూడం ఆంజనేయులు లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ అంతర్జాతీయ న్యాయం,జవాబుదారితనం మానవ హక్కుల పరిరక్షణ లక్ష్యంతో ప్రతి ఏటా జూలై 17న అంతర్జాతీయ న్యాయ దినోత్సవం జరుపుతారని తెలిపారు.అంతర్జాతీయ న్యాయస్థానం ప్రపంచ దేశాల మధ్య నిరాయుధీకరణ సాధించడం, వివిధ దేశాల మధ్య తలెత్తిన సమస్యలను మధ్యవర్తిత్వం వహించి పరిష్కరించడం, మానవాళి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు వారి హక్కులను పరిరక్షించడం, వివిధ అంతర్జాతీయ సంస్థలను ఏర్పాటు చేసి దేశాల మధ్య సమన్వయాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా భార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మా న్యాయ సేవలను గుర్తించి మమ్మల్ని సన్మానించినందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ సమాజానికి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కోఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, న్యాయవాదులు మేకల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

ప్రజాపక్షం / చందుర్తి : మండలంలోని లింగంపేట గ్రామంలో గల మహోదయ ఇంగ్లీష్ మీడియం లో పాఠశాలలో గురువారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. నెత్తిన బోనాలు, పోతరాజుల వేషాధారణలలో విద్యార్థులు ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు.పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయల పట్ల చిన్ననాటి నుండే అవగాహన పెంపొందుతుందని పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# నిఘా ప(పె)ట్టుకున్న దొంగ.!

### పట్టపగలే చోరీకి పాల్పడ్డ ఘటన



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట** :మండలంలోని కొత్తబస్టాండ్ ప్రాంతం ప్రక్కన ఉన్న బెంగుళురు బేకరి వద్ద అనీల్‌రాజు టీస్టాల్ నడుపుతున్నాడు.తన ద్విచక్రవాహనం బస్టాండ్ వద్ద స్టాండ్ చేసి వచ్చేసరికి ఓవ్యక్తి గుర్తు తెలియని వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డాడు.ఈ ఘటన బస్టాండ్ వద్ద కలకలం రేపింది.తన టీ స్టాల్‌కు వచ్చి చూసే సరికి గల్లపెట్టె వద్ద సుమారుగా రెండు వేల వరకు ఉంటుందని అందులో ఉంచానని భాదితుడు తెలిపాడు. కాయకష్టం చేసుకున్న పైసలు లేకపోయే సరికి స్థానిక పోలీసు స్టేషన్‌లో పిర్యాదు అయ్యాడు.అక్కడే ఉన్న దొంగతనం చేస్తున్న దుమాలకు చెందిన వ్యక్తిగా గుర్తించారు.బెంగళూరు బేకరీ వద్ద సీసీ కెమెరాలు ఉండటంతో గుర్తించడంతో భాధితుడు ఎవరో ఊపిరి పీల్చుకున్నాడు.ఆవ్యక్తిని గుర్తించి డబ్బులు రికవరి చేయించాలని పిర్యాదులో వేడుకున్నాడు. నిఘా నేత్రం తో ఆచోరి ఘటన బయటపడింది.

## మంత్రి అడ్లూరికు సీనియర్ సీటిజన్స్ వినతిపత్రం



**ప్రజాపక్షం/జగిత్యా ప్రతినిధి:** సీనియర్ సీటిజన్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఎస్టీ ఎస్సీ మైనార్టీ సీనియర్ సీటిజన్స్ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు తెలంగాణ ఆల్ సీనియర్ సీటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరిఅశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. గురువారం ధర్మపురిలో మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి కి పుష్ప గుచ్చం అందించి పట్టు శాలువాతో ఘనంగా సన్మానించారు. సీనియర్ సీటిజన్స్ గుర్తింపుకార్డుల జారీని పునరుద్దరించాలని సీనియర్ సిటీజన్స్ హక్కులకు భంగం కలిగిస్తున్న జీవోని రద్దు చేయించాలని కోటి రూపాయల నిధులు మంజూర్ అయిన వృద్ధాశ్రమ నిర్మాణ ను వెంటనే పూర్తి చేయించాలనిమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ ఉపాధ్యక్షులు పి సి హన్మంతరెడ్డి, ఎండి యాకుబ్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాశరావు, ఎండి జాఫర్, మహిళ నేతలు బొబ్బటి కరుణ,విజయలక్ష్మి ఇల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీఆదర్శ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్** : పెద్దపల్లి జిల్లా మండలంలోని బ్రాహ్మణపల్లిలో గల శ్రీ ఆదర్శ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు బోనాలు తీసుకొని పోచమ్మ దేవాలయం కు వెళ్లి మొక్కలు చెల్లిచుకున్నారు. పిల్లలు పోతారాజు ల వేశాధారణ చేసుకొని నృత్యాలు చేస్తూ విద్యార్థులు డాన్స్ లు చేస్తూ గ్రామ ప్రజలను ఆకట్టుకోవడం జరిగింది ఈ సందర్భంగా శ్రీ ఆదర్శ పాఠశాల కరెస్పాండంట్ చిప్ప భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండగ ఒక విశిష్టతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరిదాకా జరుపుకోవడం జరుగుతుంది వర్షాలుబాగా కురవాలని పాడి పంటలు బాగా అభివృద్ధి చెందాలని ప్రజలంతా ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. పాఠశాల ఎస్ఎం చిప్ప సుజాత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలి బదిలీపై గ్రామస్థుల నిరసన



**ప్రజాపక్షం / మల్లాపూర్** :మండలంలోని రేగుంట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయురాలిని తమ గ్రామం కంటే తక్కువ విద్యార్థులు ఉన్న గ్రామంలోకి బదిలీ చేయడాన్ని నిరసిస్తూ రేగుంట గ్రామస్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా 142 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల నుండి ఉపాధ్యాయురాలిని బదిలీ చేయడంతో పాఠశాలకు అన్యాయం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి బదిలీని నిలిపివేయించడంతో విద్యార్థుల తల్లి దండ్రులు నిరసన కార్యక్రమాన్ని విరమించారు. బదిలీ నిలిపివేతను కొనసాగించాలని తమను మభ్యపెట్టిన బదిలీకి ప్రయత్నిస్తే న్యాయం జరిగే వరకు దర్నాలు నిర్వహించి పోరాడుతామన్నారు. తమ సమస్యను విన్నవెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యేకు రేగుంట గ్రామం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, నరహరి, బషీర్, అశోక్, ప్రకాష్, శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, శంకర్, నాగరాజు మహిళలు పాల్గొన్నారు.

## గుడుంబా అమ్మకదారుల బైండోవర్

**ప్రజాపక్షం/ముత్తారం** : మంథని ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటు సారాయి తయారీ, అమ్మకం రవాణా సంబంధించిన వాటి పైన విశ్వసనీయమైన సమాచారం మేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని రామకృష్ణాపూర్,ఖమ్మం పల్లి,జిల్లెల్లపల్లి, మచ్చు పేట,తెనుగుపల్లి గ్రామాల్లో అనుమానిత వ్యక్తుల ఇండ్ల వద్ద సోదాలు నిర్వహించారు.ఈ సోదాల్లో పట్టుబడిన నలుగురు వ్యక్తులను సిద్ధ రాజేశ్వరి, నల్లాల నందు, నక్క రమేష్, నలివేల ప్రసాద్ అనే వ్యక్తులను ముత్తారం తహసిల్దార్ మధుసుధన్ రెడ్డి ఎదుట ఒక సంవత్సర కాలానికి ఒక లక్ష రూపాయల వ్యక్తిగత పూచికత్తుతో బైండోవర్ చేయడం జరిగింది. ఈ సోదాలలో సాయికుమార్ ఎస్సై సాయికుమార్, ఎక్సైజ్ సిబ్బంది రాజ్



కుమార్, మహేందర్, నిరంజన్, హేమలత, రవి పాల్గొన్నారు. గ్రామాల్లో ఎవరైనా నాటు సారాయి అమ్మకాలు, రవాణా తయారీ సామాగ్రి రవాణా చేస్తే 8712658820 మొబైల్ నెంబర్ కి సమాచారాన్ని అందజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు

## పారుపల్లిలో వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ముత్తారం** : మండలంలోని పారుపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ఆదేశాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు అమరేందర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న జిల్లా క్షయ అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీరాములు,జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ వాణిశ్రీ సందర్శించడం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారుపల్లి గ్రామంలోని ప్రతి ఇంటింటికి వైద్య బృందం తిరుగుతూ గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా జీరో నుండి ఐదు సంవత్సరాల పిల్లల డ్రాప్ అవుట్ వెరిఫికేషన్ గ్రామంలో ఆంటీ లార్వా రిమూవ్ శానిటేషన్ పరిసరాల పరిశుభ్రత గవర్నమెంట్ డెలివరీ టీబి, కేసెస్ ఫాలో ఆఫ్ . ఫీవర్ కి ఎస్ ఎస్ వెరిఫికేషన్ చేయడంతో పాటు క్యాంపును సందర్శించారు. గురువారం జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో 82 మందికి ఓపి చూడగా 12 మంది రక్త నమూనాల సేకరించి అందరికీ ఆరోగ్య విద్యా బోధన చేయడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది. గ్రేస్మని,శ్రీనివాస్, రామ, స్వప్న, సంధ్య, విజయ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్** : అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ న్యాయవాదులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి న్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి గణేశ్ న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొయిరి భూమయ్య, ఏపీపీ శ్యామ్ ప్రసాద్ రావు, ఏజీపీ దూడం అంజనేయులు, న్యాయవాదులు దివాకర్ రావు, భూసారపు బాలకిషన్ ప్రసాద్, జోగుల రమేష్, పడాల అంజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, చీకటి



సంతోష్ కుమార్, ఆవుల శివ కృష్ణ, అంబాల నర్సయ్య, స్నేహతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**ప్రజాపక్షం/గంగాధర:** చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్ ఆద్వర్యంలో మండలంలోని గంగాధర, మల్లాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు సంబంధించిన దాదాపు 20 మంది యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడే విధంగా సంక్షేమ పథకాలు తీసుకొస్తుంటే ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదన్నారు. ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఉప్పుల ప్రశాంత్, రుద్రాక్ష హరికిషన్, రుద్రాక్ష అనిల్, రుద్రాక్ష రాజేశం, రుద్రాక్ష రాంకిషన్, లోకిని గంగయ్యతో పాటు తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు తిరుమల్ రావు, బూరుగు గంగన్న, అజయ్ రావు, గరిగంటి కరుణాకర్, మంత్రి మహేందర్, కోల ప్రభాకర్, రేండ్ల శ్రీనివాస్, పానుగంటి సత్యం తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షిత ప్రయాణం అనే కార్యక్రమం చేపట్టారు.జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నటరాజ్ థియేటర్ రోడ్డు నుండి వాహనాలు వచ్చి నేషనల్ హైవేని కలిసే వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున జగిత్యాల టౌన్ ఇన్స్‌ఫెక్టార్ పెరుక కరుణాకర్ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈచర్య వల్ల అధికవేగంతో వస్తున్న వాహనాలు నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తు రోడ్డు ప్రమాదాల నివారించడం లో కృషి చేయాలని టౌన్ సీఐ కరుణాకర్ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థినికి ఘన సన్మానం



**ప్రజాపక్షం / మల్లాపూర్:**మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన దువ్వ మాధురిమ ఇటీవల ట్రిపుల్ ఐటిలో సీటు సాధించడం పట్ల గ్రామంలోని విద్యావంతులు, గ్రామస్థులు గురువారం ఘనంగా సన్మానించారు. మాధురిమను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఆమె భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత స్థాయిని అధిరోహించాలని అన్నారు. మాధురిమను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త విష్ణువర్ధన్ రాజు, కటుకం జనార్థన్, రాజేశం, శ్రీధర్, నాగభూషణం, సత్యం, బుజ్జిగౌడ్, నరేష్, శ్రీనివాస్, పవిత్ర, శ్రీనివాస్, మహేష్ తదితరులు ఉన్నారు.

# 23న విద్యాసంస్థల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు



**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి:**23న విద్యాసంస్థల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపునిచ్చామని రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం అన్నారు. గురువారం ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లోవామపక్ష విద్యార్థి సంఘాలు ఎఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యు, ఎఐపిఎస్‌యు, పీడీఎస్‌యు, ఎఐఎఫ్‌డీఎస్, ఎఐఎస్‌బి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని వామపక్ష విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన ప్రధాన సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 23న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించనున్నామన్నారు. ప్రధానంగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అంశాలలో ముఖ్యమైనవి ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకరాకపోవటం, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్, ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు.పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రిఎంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలన్నారు. అద్దె భవనాలలో నడుస్తున్న వసతిగృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని, గురుకులాల్లో అశాస్త్రీయంగా తీసుకవచ్చిన సమయపాలనను మార్చాలని, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేసి ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలన్నారు. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్‌పాస్ ఇవ్వాలని,ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఎన్ఈపీ 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. ఈ డిమాండ్లతో వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యార్థుల సమస్లయ పరిష్కారానికి ఐక్యంగా పోరాడుతామని జూలై 23న విద్యాసంస్థల బంద్‌ను అన్ని జిల్లాల్లో విజయవంతం చేయాలని విద్యార్థులను, యువతను ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్, అనిల్, గణేష్,దినేష్, ప్రిన్స్ పాల్గొన్నారు.

## ఆదివారం గాంధీ గంజ్ బోనాలు



**ప్రజాపక్షం/నిజామాబా ద్ అర్బన్:**గాంధీ గంజ్ రిటైల్ కూరగాయల వర్తకుల సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 20న ఆదివారం బోనాల పండగ నిర్వహిస్తున్నందున గంజి బంద్‌ను ప్రకటించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మార్కెట్ కమిటి గ్రేడ్ 2 కార్యదర్శి మధుకు వినతి పత్రం సమర్పించి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆషాడ మాసంలో ప్రతి సంవత్సరం బోనాలు జరుపుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దమ్మతల్లికి బోనం సమర్పించే కార్యక్రమం ఉంటుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటి ఛైర్మన్‌ను ఆహ్వానించినట్టు తెలిపారు. కావున ఆదివారం మార్కెట్ బంద్ అనుమతించాలని కోరారు. రిటైల్ వర్తకులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు కూడా సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కండ్లకోయ ప్రసాద్, కోశాధికారి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ సిఐ



**ప్రజాపక్షం/మామడ:**మండలంలోని లింగంపెల్లి గ్రామంలో ఈత వనం కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ సిఐ రంగాస్వామి ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఈ సందర్భంగా సిఐ సూచించారు.ఈ కార్యక్రంలో ఎక్సైజ్ ఎస్.ఐ అభిషేక్,మాజీ సర్పంచ్ గంగాధర్,లాలేష్ గౌడ్,సాయి గౌడ్,కొరటికల్ లింగంపల్లి గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో బాలుడి కిడ్నాప్ యత్నం కలకలం

### మహిళలను చితకబాది పోలీసులకు అప్పగించిన కాలనీవాసులు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట్ శివారులోని మహాలక్ష్మి వాడలో గుర్తుతెలియని మహిళలు గురువారం రోజు ఐదు సంవత్సరాల బాలుడి కిడ్నాప్ యత్నం కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే నిర్మల్ మండలం అనంతపెట్ గ్రామానికి చెందిన 5 సంవత్సరాల బాలుడిని తండ్రి కిరాణా కొట్టు వద్ద బిస్కెట్ ప్యాకెట్ కొనిచ్చి ఇంటికి వెళ్ళమని పంపించాడు.మహాలక్ష్మి వాడ కాలనీకి వెంట్రుకలకు బోళ్లు అమ్మడానికి ఆటోలో వచ్చిన ఆరుగురు మహిళలు బాబును ఆటోలో ఎక్కించుకుని వెళ్తున్నారు.బాబు ఇంటికి రాకపోయేసరికి కంగారు పడ్డ తల్లిదండ్రులు గ్రామంలో వెతకగా బాలుడు కనిపించలేదు.అనుమానం వచ్చి ఆ మహిళలే కిడ్నాప్ చేసుకొని తీసుకొని వెళ్తున్నారన్న అనుమానంతో బంగల్ పేట్ మహాలక్ష్మి వద్దగల తెలిసిన వారికి ఫోన్ చేసి విషయం తెలిపారు.అప్పటికే ఆ మహిళలు మహాలక్ష్మి కాలనీకి కొద్ది దూరంలో ఆటోలో నుండి బాబును దించి వెళ్తుండగా ఆ మహిళలను పట్టుకొని నిలదీశారు.తమకేం తెలియదని బుకాయించడంతో ఆరుగురు మహిళలపై వారు తెచ్చుకున్న స్టీల్ సామాగ్రితో దాడి చేశారు.బాలుడు నడుచుకుంటూ అక్కడికి చేరుకొవడంతో ఊపిరి పీల్చుకున్నారు.అనంతరం మహిళలను పోలీసులకు అప్పగించగా అదుపులోకి తీసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న సహకార సంఘం అధికారులకు సన్మానం



**ప్రజాపక్షం/తానూర్:**మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ జుబేర్,తహసీల్దార్ మహేందర్నాథ్,ఉత్తమ పిఎసిఎస్ అవార్డు పొందిన అంగిర్గా సొసైటీ సిఈఓ భూమయ్య,ఎడిసిసిబి బ్యాంక్ మేనేజర్,కు గురువారం బిజెపి మండల నాయకుల తరపున మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి,డిస్టిక్ కౌన్సిల్ మెంబర్ గోపకైలాస్,అసెంబ్లీ కన్వీనర్ తాడేవారి సాయినాథ్,మాజీ మండల అధ్యక్షుడు యాతాళం చిన్నారెడ్డి,మండల సెక్రటరీ నాగేష్,కోలుర్ భూత్ అధ్యక్షుడు విట్టల్,నాగేష్ పటేల్,సీనియర్ నాయకులు,జాదవ్ శివాజీ పటేల్,చక్రధర పటేల్,తాజా మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు,మండల ప్రజలు,కార్యకర్తలు,నాయకులు,పాల్గొనడం జరిగింది.

# పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే ప్రకటించాలి

### పిఆర్‌టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్



**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని పిఆర్‌టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి సునార్కర్ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం వేంపల్లి జడ్‌పి పాఠశాలలో సిర్పూర్ మండల అధ్యక్షులు మేడి లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎల్లాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పిఆర్‌టియూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఎల్‌సి శ్రీపాల్ రెడ్డితో సమావేశమయ్యామని, ఉపాధ్యాయులు కోరుకున్నట్లే త్వరలోనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేస్తుందని తెలిపారు. 2003 డిఎస్‌సి ఉపాధ్యాయుల ఓపిఎస్ సమస్యపై క్యాబినెట్ కమిటితో చర్చించామని, అలాగే పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే ప్రకటించాలని అన్నారు. పిఆర్‌టియూ అన్ని వర్గాల ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేసే ఏకైక సంఘం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దొంతిరాజు వేణుగోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎన్నికలు జరిగి 18నెలలు హామీల అమలు శూన్యం



**ప్రజాపక్షం/ నస్పూర్ :**సింగరేణిలో కార్మిక సంఘాల ఎన్నికలు ముగిసి 18 నెలలు గడుస్తున్నా కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై మౌనం విడల్లేదని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య విమర్శించారు. గురువారం శ్రీరాంపూర్ నస్పూర్ కాలనీలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బెల్లంపల్లి రీజనల్ సెక్రటరీ సమ్ము రాజయ్య ఆధ్వర్యంలో టీఎస్ యుఎస్ రాష్ట్ర కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కామెర గట్టయ్య మాట్లాడుతూ సింగరేణిలో జరిగిన కార్మిక సంఘాల ఎన్నికల్లో కార్మికుల చేత మేనిఫెస్టోలతో ఓట్లు దండుకున్న గుర్తింపు కార్మిక సంఘాలు ఇప్పుడు తమ ఆర్థిక ప్రయోజనాలకే పరిమితయ్యాయని విమర్శించారు. ఎఐటియూసి, ఐఎన్ టియుసి కార్మిక సంఘాల ఎన్నికల ముందు కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామని హామీలు ఇచ్చారు. కాని గెలిచాక అవన్నీ మర్చిపోయారని అన్నారు. కార్మికులకు అనేక సమస్యలతో సతమతమవుతున్న వాటిని పట్టించుకునే పరిస్థితిలో గుర్తింపు కార్మిక సంఘాలను నిలదీసే రరోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఇప్పటికైనా గుర్తింపు కార్మిక సంఘాలు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హితవుపలికారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్:**ఏరియాలోని ఎస్‌ఆర్‌పి 3 అండ్ 3ఎ గనిలో పనిచేసే ఇద్దరు కార్మికులు కొంతకాలం క్రితం ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. గురువారం గనిలోని తోటి కార్మికులు అందరూ కలిసి మృతిచెందిన కత్తెరసాల రవి (ఫిట్టర్), ప్యాగ రాజశేఖర్ కుటుంబ సభ్యులకు రూ. 215000, రూ. 127000 ఆర్థిక సహాయం గని ఆవరణంలో మేనేజర్ వెంకటరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గని ఫిట్ సెక్రటరీ మురళీ చౌదరి, సేఫ్టి ఆఫీసర్ మహేందర్, వెంటిలేషన్ ఆఫీసర్ అరుణ్ కుమార్, ఇంజనీర్ ప్రేమ్ కుమార్, ఆడెపు సురేష్, బూతగడ్డ కుమార్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాత్రికేయుల పాత్ర కీలకం



**ప్రజాపక్షం/కోటగిరి:**ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ కె.పోచిరాం అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ నూతన ప్రెస్ క్లబ్ సభ్యులను కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వేద పాఠశాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానం చేశారు. అనంతరం వారికి స్వీట్లను తినిపించి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో వారి పాత్రను కొనియాడారు. అనంతరం పోచిరాం మాట్లాడుతూ.. గత 30సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాత్రికేయులు చేసిన సేవలు మరువలేని వన్నారు. మీలాంటి జర్నలిస్టులకు సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. అందరి సమస్యలను పరిష్కరించే పాత్రికేయులు వారి సమస్యలను మాత్రం పట్టించుకోరన్నారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కనకమెడల శ్రీనివాస రావు, గౌరవ అధ్యక్షులు తెల్ల రవి కుమార్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన తమ ప్రెస్ క్లబ్ పాలకవర్గంకు సన్మానించడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మార్పీఎస్‌కు ఎల్లప్పుడు అండదండలు ఉంటాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ జర్నలిస్టులు ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కనకమెడల శ్రీనివాస రావు, గౌరవ అధ్యక్షులు తెల్ల రవి కుమార్, ప్రధాన కార్యదర్శి నల్వాల కృష్ణ, ఉపాధ్యక్షులు లింబూరి లక్ష్మణ్, కోశాధికారి మహమ్మద్ హైమద్, ఉపాధ్యక్షులు రాజేష్,, కోటగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, ఉపాధ్యక్షులు పులకంటి కృష్ణ కుమార్, గౌరవ అధ్యక్షులు గాయక్వాడ్ రాము, సలహాదారులు బేగరి రాములు, కోటగిరి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు హస్గుల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కన్నం శ్రీనివాస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల సమస్యలపై ఎంపిడిఒకు వినతి



**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :**సిర్పూర్ (టి) మండలంలోని నవేగాం, దుబ్బగూడ, వెంకట్రావ్ పేట్, శివాపూర్ గ్రామాల్లో రోడ్ల పరిస్థితి దారణంగా ఉంది. ఈ నేపథ్యంలో గురువారం బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు మండల కార్యకర్తలు ఎంపిడిఒ సత్యనారాయణను కలిసి సమస్యలు వివరించారు. ర హదారుల మరమ్మతులు, కొత్త రోడ్లు వేయాలని కోరారు. రోడ్ల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంపిడిఒ మాట్లాడుతూ త్వరితగతిన నివేదిక పంపి చర్యలు తీసుకుంటామని, రోడ్ల నిర్మాణంకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్లాంబిన్ అబ్దుల్లా, షేక్ చంద్, రవి,గౌతమ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ ప్రతినిధి:**ఆదిలాబాద్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న జాదవ్ సంగీతకు ఇటీవలే డాక్టరేట్ పట్టా పొందారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాహుల్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా డిచ్పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ మొదటి బ్యాచ్‌లో సీటు పొందిన జాదవ్ సంగీత ప్రొఫెసర్ లావణ్య పర్యవేక్షణలో ఆదిలాబాద్ గిరిజనుల సంస్కృతి, మౌళిక సాహిత్యం అనే అంశంపై పరిశోధన చేశారు. ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్ లభించడంపై కళాశాల గెస్ట్ లెక్చరర్స్ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ కోశాధికారి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై 19న ధర్నా

**ప్రజాపక్షం/తాండూర్:**మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలపై ఈనెల 19న మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం పిలుపునిచ్చారు. గురువారం తంగళ్లపల్లిలో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలి, స్వచ్ఛంద సంస్థలకు భోజన నిర్వహణ అప్పగించొద్దు. స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలి. కోడిగుడ్లకు అదనపు బడ్జెట్, గ్యాస్ సబ్సిడి ఇవ్వాలని, ఆహార వస్తువులపై జిఎస్‌టి తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, లక్ష్మి, మొగిలి పాల్గొన్నారు.

## మగ్గం డిజైన్ డెవలప్మెంట్ వర్క్‌షాప్ ప్రారంభం

**ప్రజాపక్షం/ మందమర్రి :**జరీ జర్దోసి క్రాఫ్ట్ మగ్గం వర్క్‌లో డిజైన్ అభివృద్ధి కోసం ప్రత్యేక వర్క్‌షాప్‌ను మందమర్రి ఏరియాలో ప్రారంభించామని ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ చెప్పారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ 2025 26 ఆర్థిక సంవత్సరానికి మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఆధ్వర్యంలో హ్యాండిక్రాఫ్ట్ సర్వీస్ సెంటర్ వరంగల్ వారు ఈ శిక్షణా శిబిరాన్ని చేపట్టారని, మొదటి బ్యాచ్‌కు 30 మందికి శిక్షణ ఇస్తారని అన్నారు. శిక్షణ పూర్తయిన వారికి పెహచాన్ కార్డులు జారీ చేయడం ద్వారా దేశంలో జరిగే హస్తకళల ఎగ్జిబీషన్లలో తమ ఉత్పత్తులను విక్రయించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ 16 జూలై 2025 నుంచి 13 ఆగస్టు 2025 వరకు ప్రత్యేక శిక్షకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. జరీ జర్దోసి అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ పటేల్, ఎఐటియూసి బ్రాంచ్ సెక్రటరి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఎఐ అధ్యక్షుడు రమేష్, సీనియర్ పిఓ శంకర్, శిక్షకులు షమీమ్ అన్సారి, అభ్యర్థులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో విమర్శలు,ప్రతి విమర్శలు సహజమే

### మాజీమంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** రాజకీయాల్లో విమర్శలు,ప్రతి విమర్శలు సహజమే అని మాజీమంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు.ప్రతిపక్షాలు అధికార పార్టీ వైఫల్యాలపై ప్రశ్నించడం జరుగుతుంటుందని అన్నారు. ఇందులో బాగంగానే గల్ఫ్ కార్మికుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ బోర్డు ఏర్పాటు,గల్ఫ్ కార్మికుల టోల్‌ఫ్రి నెంబర్‌లాంటి మమీలను ఇచ్చి ఇప్పటి వరకు వాటిని అమలు చేయలేదని అన్నారు.గల్ఫ్‌లో చనిపోయిన కుటుంభాలకు ఎక్స్‌గ్రేషియా అందలేదని అడగటంతప్పా అని తెలిపారు.ఒక ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల తరుపున నా భాద్యత కావున అధికార పార్టీని ప్రశ్నించడం జరిగిందన్నారు.ఈ విషయంపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మొహన్ రెడ్డి నా ఇంటిమీదికి వస్తానని సవాలువిసరడంతో గురువారం నాడు కాంగ్రెస్ ఎన్ఆర్ఐ సెల్ కోఆర్డినేటర్ నంగి దేవేంధర్‌రెడ్డి అక్రమంగా నా ఇంట్లో చోరబడి నా కుటింబికులపై దాడిచేయడం సమంజసం ఆ అని అన్నారు.నా ఇంటిపై దాడి చేస్తే ప్రజలకు ఒరిగిందేమి లేదు అని టైంపాస్ డ్రామాలు తప్పా ..

దమ్ముంటే సిఎం రేవంత్‌రెడ్డిని ఒప్పించి బాల్కొండ నియోజకవర్గంలో రుణమాఫీ కాని రైతులకు,గ్యాస్ సబ్సిడి రాని వారికి,ఉచిత విద్యుత్,తులం బంగారం, 2500 పించన్,కళ్యాణ లక్ష్మి ,షాదీముబారక రాని వారి తరుపు నిలబడి వారికి వచ్చేల చేయాలని సూచించారు.గురువారం జరిగిన సంఘటనను ప్రజలందరు గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

# విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి

### * ఎడిఇ సింధూర్ శర్మ




**ప్రజాపక్షం / ధర్మపురి :** విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకుంటే లో వోల్టేజి సమస్య ఉండదని ఏడిఈ సిందూర్ శర్మ అన్నారు. పొలం బాట కార్యక్రమంలో భాగంగా సియండి ఆదేశాల మేరకు మండలంలోని దొంతాపూర్ గ్రామంలో గురువారం రైతులకు విద్యుత్ ప్రమాదాలపై కెపాసిటర్లపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏడిఈ మాట్లాడుతూ వర్షాకాలంలో పొలాలకు వెళ్లే రైతులు ఐరన్ మీటర్ బాక్సులను ముట్టవద్దని ముఖ్యంగా దానికి అంటి ఉన్న జే వైర్లను తాకకుండా చూసుకోవాలని సూచించారు. అదే విధంగా లో వోల్టేజి సమస్య రాకుండా రైతులు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకుంటే ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. విద్యుత్ సమస్యలున్న రైతులు సంబంధిత సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవినాయక్, సబ్ ఇంజనీర్ రాజగోపాల్, విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల ప్రణాళికపై ఎమ్మెల్సీ కవితతో బిఆర్ఎస్ నేతల భేటీ



**ప్రజాపక్షం/ఎడపల్లి:**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ముందస్తు ప్రణాళిక, వ్యూహరచనపై చర్చించేందుకు ఎడపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు గురువారం ఎమ్మెల్సీ కవితను కలిశారు. నిజామాబాద్‌లోని ఆమె నివాసంలో జరిగిన ఈ బేటిలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎడపల్లి మండల మాజీ ఎంపిపి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్సీ కవితతో భేటీ అయ్యారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యచరణ ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలను సమాయత్తం చేయడానికి కసరత్తు ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసిఆకులసురేష్,నాయకులుముత్తన్నపాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాలపై దాడి చేస్తే ఊరుకోము

### యువజన సంఘం అధ్యక్షుడు తొగరు రాజు



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట:**అంబేద్కర్ విగ్రహాలపై దాడులు జరిపితే ఊరుకునేది లేదని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచయితను అవమానించడం సిగ్గుచేటు, సబ్బండ వర్గాలకు సమాన హక్కులు కల్పించిన ప్రబుద్ధుడు బాబా సాహెబ్ అంబేద్కర్, నాగర్‌కర్నూల్ జిల్లాలో విగ్రహంపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి, కొంత మంది అంబేద్కర్‌ను చదవకుండా, అర్థం చేసుకోకుండా వ్యతిరేకతను పెంచుకోవడం సరికాదు, ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్స య్య, మండల ఉపాధ్యాక్షుడు , మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఆకెనపల్లి శిల్పతి, పట్టణప్రధాన కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నా రు.

# జెస్సు ఆశ్రితకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**ప్రజాపక్షం/ఆర్మూర్ :**బార్ అసోసియేషన్ ఆర్మూర్ ప్ర ధాన కార్యదర్శి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అ నిల్ కుమార్తె జెస్సు ఆశ్రిత జెఇఇ అడ్వాన్స్ 2025 సంవత్సరంలో నిర్వహించిన ఎంట్రెన్స్‌లో ఉత్తీర్ణత సాధించి బనారస్ హిందూయూనివర్సిటీ వారణాసి ఐఐటికి ఎంపిక అయినందుకు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అంకాపూర్‌లోని తన స్వగృహానికి ఆహ్వానించి ఆమెను ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఐఎఎస్, ఐపిఎస్ కోసం ప్రయత్నం చేయాలని ఆశీర్వదిస్తు, ఐఐటి వా రణాసిలో సీటు సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేసి మిఠాయిలు తినిపించి ఆశీర్వదించారు.

## వేల్పూర్ మండల కేంద్రంలో 163 బిఎన్‌ఎస్‌ఎస్ అమలు

### ఉత్తర్వులు జారీచేసిన పోలీసు కమిషనర్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్:**నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ఉద్రిక్త పరిస్తితులకు తావులేదని వాటిని నివారించటానికి కఠిన చర్యలు తీసుకోబడతాయని పోలీసు కమిషనర్ సాయిచైతన్య అన్నారు. గురువారం వేల్పూర్ మండలంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల మధ్య పోటాపోటీగా ఒకరు కనువిప్పు కార్యక్రమం అని, మరొకరు గల్ఫ్ బాధితులపై చర్చ అంటూ ఉద్రిక్త వాతావరణ పరిస్తితులు ఏర్పాటును నివారించే దిశగా వేల్పూర్ మండలం చుట్టు పక్కల గురువారం ఉదయం 6 గంటలకు మొదలుకొని, శుక్రవారం ఉదయం ఆరుగంటల వరకు వేల్పూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ విధిస్తున్నట్టు నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ఎక్కడ కూడా నలుగురు కంటే ఎక్కువ మంది గుమికూడ వద్దని తెలిపారు. ఇట్టి ఉత్తర్వులను అధిగమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఒసి అందజేసిన పివిఆర్

**ప్రజాపక్షం/ఆర్మూర్ :**మునిసిపల్ కేంద్రంలోని పెర్కిట్‌కు చెందిన కుంచ జయంతి ఇటీవలే బ్లడ్ క్యాన్సర్‌తో బాదపడుతు సర్జరీ కోసం నిమ్స్ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి విన్నవించడంతో వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిది నుంచి ఎల్ఓసి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి కాపీని బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎల్ఓసి కాపీ ఇప్పించిన పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నవోదయలో ప్రభంజనం సృషించిన విద్యార్థులు



**ప్రజాపక్షం / ఆర్మూర్ :**మునిసిపల్ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యామందిర్ టీచర్స్ కాలనీ ఆర్మూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కం దగడ్ల రుద్రాంష్ అనే విద్యార్థి నవోదయ విద్యాలయ సమితిలో (నిజామాబాద్) జిల్లా స్థాయిలో అర్బన్ నుండి మొదటి ర్యాంకు సాధించి 6వ తరగతికి ఎంపిక కావడం జరిగింది. బాకూర్ మణితేజ జిల్లా స్తాయిలో అర్బన్ నుండి 8వ ర్యాంకు సాధించడం గొప్ప విషయమని, విద్యార్థులను జిల్లా కార్యదర్శి రావినాథ్, పాఠశాల మేనేజ్‌మెంట్ భానుతేజ్, ప్రిన్సిపాల్ ముద్రకోల వినోద్‌కుమార్ సన్మానించారు.పాఠశాలఉపాధ్యాయబృందంవిద్యార్థులను అభినందించారు.

## వ్యవసాయ క్షేత్రాలకు రహదారి సమస్య

### తహసీల్దార్‌కు గ్రామస్తుల వినతి

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామస్తులు తమ వ్యవసాయ భూములకు దారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రికి వినతి పత్రం సమర్పించారు. గ్రామ పరిధిలో గల తమ భూములకు సర్వే నంబర్ 156లో గల వ్యవసాయ భూమి యజమాని దారి ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని వారు తహసీల్దార్ కు వివరించారు. ఇటీవల ఆ భూ యజమాని సదరు సర్వే నంబర్ గల వ్యవసాయ భూమిలో కాంపౌండ్ వాల్ నిర్మించారని, దీంతో తమ పంట పొలాల్లోకి వెళ్లేందుకు దారి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆ భూ యజమానికి తమ సమస్యను విన్న విస్తున్నా ఆయన స్పందించడం లేదని గ్రామస్తులు తెలిపారు. గతంలో ఇదే సర్వే నంబర్ నుంచి ఎడ్ల బండ్ల దారి ఉండేదని, తమ వ్యవసాయ పనులన్నీ ఈ దారి గుండా కొనసాగేవని, సంబంధిత అధికారులతో ఈ విషయంపై తగు విచారణ చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు తహసీల్దార్‌ను కోరారు.

## దిలావర్‌పూర్‌లో విషాదం...



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**దిలావర్‌పూర్ మం డలంలో గురువారం విషాదకర ఘట న చోటుచేసుకుంది. మతిస్థిమితం లేని ఓ బాలు డు చెరువులో ప డి మృతి చెందా డు.స్థానికుల కథనం ప్రకా రం,మండల కేంద్రానికి చెందిన అశ్విత్ అనే బాలుడు నిన్నటి నుంచి కనిపించకుండా పోయాడు.మతిస్థిమితం సరిగా లేని అశ్విత్ కోసం కుటుంబ సభ్యులు,గ్రామస్తులు విస్తృతంగా గాలించారు.ఈ క్రమంలో గ్రామంలోని కుడి చెరువులో బా లుడి మృతదేహం లభ్యమైంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చెరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.బాలుడి మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆర్టిఐ చట్టాల పుస్తకాల అందజేత..

**ప్రజాపక్షం/కుంటాల:**కుంటాల మండలంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు సిహెచ్.వినోద్ కుమార్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్‌లు కుంటాల మండల తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్యుడికి బ్రహ్మాస్త్రం లాంటిదని,ఈ పుస్తకం ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఉద్ఘటించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను పెంచడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు.ఆర్ టి ఐ చట్టంపై అవగాహన కల్పించడం దాని అమలు తీరును పర్యవేక్షించడం తమ కమిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నా రు.

## తపాలాలో 2.0 నూతన సాంకేతికత

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తపాలా శాఖ నిర్వహణలో ఆధునీకరణ దిశగా మార్పులు తీసుకొస్తున్నారు. పోస్టల్ రంగంలో సురక్షితమైన సేవల కోసం ఆధునాతన సాంకేతిక విధానం అమలుకు రంగం సిద్ధం చేశారు.తపాలా కార్యాలయల పనితీరు మెరుగుపరిచేందుకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకుఅడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0 తో అనేక రకాల సేవలను ఇంటి నుండే సెల్‌ఫోన్ ద్వారా సౌలభ్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పెద్దపల్లి డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ బి. నంద తెలిపారు. ఈ క్రమంలో ఈ నూతన టెక్నాలజీని పెద్దపల్లి జిల్లాలోని అన్ని తపాలా కార్యాలయాల్లో జులై 22వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. కొత్త సాంకేతిక విధానాన్ని ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ఈనెల 18 నుండి 21 వరకు సేవలు నిలిపివేయబడతాయన్నారు. నూతన సాంకేతికతకు సంబంధించి పెద్దపల్లి డివిజన్ లో 2 హెడ్ పోస్ట్ ఆఫీసులు, 41 సబ్ పోస్ట్ ఆఫీసులు, 332 బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో ఉద్యోగులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఈవిషయాన్ని ఖాతాదారులు గుర్తించాలని అన్ని సేవలు 22వ తే దీన పున ప్రారంభమవుతాయని వివరించారు.

# బంజారా, లంబాడీ సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పే పండగ 'తీజ్'

### మద్దుల్ తండాలో ఘనంగా తీజ్ వేడుకలు



**ప్రజాపక్షం/ధర్పల్లి :**బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే పండగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండగ ఐడీసీయంయస్ చైర్మన్ తారచంద్‌నాయక్ అన్నారు. ధర్పల్లి మండలం మద్దుల్ తండాలో గురువారం తీజ్ పండగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐడీసీయంయస్ చైర్మన్ తారాచంద్‌నాయక్ విచ్చేసి మాట్లాడారు. తీజ్ అనగా గోధుమ మొలకలు అని, ఈ పండగను బంజారా, లంబాడీ కి చెందిన పెళ్లి కానీ అమ్మాయిలు శ్రావణమాసంలో భక్తిశ్రద్ధలతో 9 రోజులు అత్యంత వైభవంగా పూజలు చేసి జరుపుకుంటారన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మద్దుల్ తండాలో తీజ్ పండగ ఎంతో ఘనంగా జరుపుకోవటంతో పాటు ఈ పండగగకు మమ్మల్ని ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పండగతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడీ పంట, గోడ్డు, గోజా, ప్రజలు సుఖసంతోషాలు ఉండాలని పంటలు బాగా పండాలని నమ్ముతూ ప్రతి సంవత్సరం ఆటపాటలతో ఎంతో ఆనందంగా జరుపుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, డైరెక్టర్ మంగ్త్యనాయక్, బంజారా జిల్లా అధ్యక్షులు బాబురావు, లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కేతావత్ యాదగిరి, తుకారాం నాయక్, గోపాల్‌నాయక్, తండా పెద్దమనిషి దత్తునాయక్, సదర్ పెద్దమనిషి రాములు నాయక్, కారోబార్ లచ్చిరాం, రవీందర్‌నాయక్, రమేష్‌నాయక్, మహిళలు తండావాసులు యువతీ యువకులు పిల్లలు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై విద్యార్థి సంఘాల ధర్నా



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లాలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ,ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం రోజు డీఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిర్మల్‌లోని కొన్ని ప్రైవేట పాఠశాలలు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు నడుస్తున్నప్పటికీ,విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తసీఉకతోవడం లేదని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.దీనిపై డీఈఓ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .జిల్లాలో గుర్తింపు లేకుండా నడుస్తున్న పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలని కోరారు.అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఒలింపియాడ్,టెక్నో,గ్లామర్,ఇంటర్నేషనల్ స్కూల్స్ వంటి తోక పేర్లతో పాఠశాలలు నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆధిక ఫీజులు దండుకుంటున్నారని,దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.ఎలాంటి సీబీఎస్ ఈ అనుమతులు లేకుండానే కొన్న ప్రైవేట్ పాఠశాలు సీబీఎస్ఈ పేరుతో నడుస్తున్నాయని,వీటిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు కనీస సౌకర్యాలు లేకుండా,రేకుల షెడ్లలో,మూత్రశాలలు లేకుండా నడుస్తున్నాయని,ఇలాంటి పాఠశాలలపై ఎంఈఓ,డీఈఓ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు సింగారి వెంకటేష్,సీహెచ్ దిగంబర్,కైలాస్,మాట్లాడుతూ తమ డిమాండ్లు నెరవేర్చకపోతే దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామిన,డీఈఓ శవయాత్ర నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తదితర వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.అనంతరం డీఈఓ కార్యాలయానికి వినతి పత్రం అందజేశారు.

# షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా అరెస్ట్..

### మూడు రోజుల్లో కేసు చేదించిన పోలీసులు..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**నిర్మల్ జిల్లాలో షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా పట్టుబడింది.మహారాష్ట్రకు చెందిన ముగ్గురు సభ్యుల ఈ ముఠాను కేవలం మూడు రోజుల్లోనే పట్టుకున్న జిల్లా పోలీసులు,ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రశంసలు అందుకున్నారు.మహారాష్ట్రలోని ఉమ్రికి చెందిన రాజు సింగ్ మోహన్ సింగ్ భవారి,సేవక్ సింగ్ రఘుబీర్ సింగ్,సుర్దీప్ సింగ్ జూని అనే ముగ్గురు బంధువులు దొంగతనాలు చేయటం మొదలుపెట్టారు.వీరు మద్యం,జల్సాలకు బానిసలై,కూలీ పనులు చేస్తూ వచ్చిన డబ్బు సరిపోకపోవడంతో ఈ దారిని ఎంచుకున్నారు.జూలై 12,2025 రాత్రి 9 గంటల సమయంలో,వీరు తమ మోటర్ సైకిల్‌పై ఉమ్రి నుండి నిర్మల్ వచ్చారు.కొండాపూర్ బ్రిడ్జి వద్ద ఒక బైక్‌ను దొంగిలించారు.కనకాపూర్ గ్రామంలోని బస్‌స్టాండ్ ఏరియాలో ఉన్న ఒక గోల్డ్ షాప్ తాళాన్ని ఇనుప రాడ్‌తో పగులగొట్టి,షట్టర్‌ను పైకి లేపి బంగారు.వెండి ఆభరణాలను అపహరించారు.అదే రాత్రి తిరిగి వెళ్తుండగా,కుంటాల మండలం,కల్లూరు గ్రామం బస్‌స్టాండ్ సమీపంలో రెండు షాపుల తాళాలను పగుల గొట్టి,రూ.1,000 రూ,1500 నగదును దొంగిలించి ఉమ్రికి పారిపోయారు.ఈ దొంగతనాలతో జిల్లాలో అలజడి రేగింది.దీనిపై నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాలతో,సోన్ సీఐ బి.గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందం ఏర్పాటైంది.జూలై 17 2025 న నిందితులు నిర్మల్ గాంధీ చౌక్ వద్ద దొంగిలించిన ఆభరణాలను అమ్మడానికి వచ్చినట్లు సమాచారం అందింది.పోలీసులు అప్రమత్తమై,పారిపోవడానికి ప్రయత్నించినప్పటికీ,రాజు సింగ్,సేవక్ సింగ్,సుర్దీప్ సింగ్ లను చాకచక్యంగా అరెస్ట్ చేశారు.నిందితుల నుండి 2.7 కిలోల వెండి,17 గ్రాముల బంగారం,రూ.2,500 నగదు దొంగతనాలకు ఉపయోగించిన మరో మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.షట్టర్ లిఫ్ట్ చేయడానికి ఉపయోగించిన రాడ్డును మాత్రం పడవేశారు.ఈ కేసును కేవలం మూడు రోజుల్లోనే చేదించి నిందితులను పట్టుకోవడం పట్ల జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పోలీసు బృందాన్ని అభినందించారు.ప్రజల రక్షణకు పోలీసులు కట్టుబడి ఉన్నారని,అనుమానాస్పద కార్యకలాపాలుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారుద.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ,ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ కేసు చేదనలో విశేష్ కృషి చేసిన సీఐ బి.గోవర్ధన్‌రెడ్డి,లక్ష్మణ్‌చందా ఎస్.ఐ జి.శ్రీనివాస్,పీసీఆర్ ఎస్ఐ ప్రదీప్ కుమార్,మామడ ఎస్ఐ జి.అశోక్,సిబ్బంది సందీప్,ప్రమోద్,జగన్ సింగ్,తిరుపతి,సుభాష్,సతీష్ రెడ్డి,సంతోష్,కిరణ్,గణేష్,వినోద్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## పట్టణంలో పారిశుద్ధ్య లోపాలు లేకుండా చూడాలి

### ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణంలోని వార్డులలో ఎలాంటి పారిశుద్ధ్య లోపా లు లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు బో ధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పలు వార్డులలోని గల కల్వర్టులు, డ్రైనేజీలను మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆ యన వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, కాంగ్రెస్ పార్టీ నా యకులు శరత్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు ఉ న్నారు.

## నిరుద్యోగ యువతకు వోల్వోడంప్ ట్రక్ శిక్షణ

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్:**హెవీ గూడ్స్ వెహికల్ (హెచ్‌జివి) లైసెన్స్ కలిగి ఉన్న నిరుద్యోగ యువకులకు ఉచితంగా వోల్వో డంప్ ట్రక్ శిక్షణను అందించనున్నట్లు సింగరేణి డిజిఎం (పి) ఎస్ అనిల్‌కుమార్ గురువారం ప్రకటించారు. ఈ శిక్షణ మూడేళ్ల హెచ్‌జివి డ్రైవింగ్ అనుభవం, పదోతరగతి విద్యార్హత ఉండాలని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా 60 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 21 నుంచి ఆగస్టు 9 వరకు శ్రీరాంపూర్‌లోని గనుల వృత్తి శిక్షణ కేంద్రం (ఎంవిటిసి)లో ప్రాథమిక శిక్షణ ఉంటుంది. ఆగస్టు 11 నుంచి 23 వరకు ఆర్జీ 1 ఏరియాలో ప్రాక్టికల్ శిక్షణ నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి గల యువకులు ఈనెల 20వ తేదీలోపు శ్రీరాంపూర్ ఎంవిటిసి కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/లక్షెట్టిపేట:**1985 – 86లో దౌడపెల్లి జడ్‌పిఎస్ఎస్ హైస్కూల్‌లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు నలభై ఏళ్ల తర్వాత గురువారం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎక్కడెక్కడినుంచో వచ్చి ఈ స్కూల్‌లో చదివాం. ఇప్పుడు మా పనుల్లో ప్రతీ ఒక్కరు స్థిరపడ్డాం. నలభై సంవత్సరాల తర్వాత చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కలిసి మెలిసి గడపడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులను వేదికైకి ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయులు పాండు రంగారావు, సూర్యకుమారి, లచ్చన్న, లక్ష్మి రాజం, గురువయ్య, రాజలింగం, సత్తయ్యలు పాల్గొన్నారు.

## అటవీ శాఖ దౌర్జన్యాలపై దిందా గ్రామస్థుల ఆందోళన



**ప్రజాపక్షం/చింతలమానేపల్లి :**అటవీ అధికారుల దౌర్జన్యాలను ఆపాలని డిమాండ్ చేస్తూ దిందా గ్రామస్తులు గురువారం సాయంత్రం కర్జెల్లి అటవీ రేంజ్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. దిందా గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సురేష్, మంగ దంపతులు చింతలమానేపల్లి వైపు బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో అటవీ శాఖ అధికారులు వారిని అడ్డగించి, సురేష్‌ను వాహనం ఎక్కించుకొని తీసుకెళ్లారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు అటవీ కార్యాలయం ఎదుటకు చేరుకొని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురేష్‌ను కిడ్నాప్ చేసి, తీవ్రంగా కొట్టారు, సురేష్ భార్య మంగ మాట్లాడుతూ ఒక దొంగను తీసుకెళ్లినట్లు మా భర్తను తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టారు, నన్నుసైతం దౌర్జన్యానికి గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఇన్‌చార్జ్ ఎఫ్ఆర్ఓ ఎక్బాల్ స్పందిస్తూ దిందా గ్రామంలో అనుమతి లేకుండా ఇలాంటి ని ర్మాణం చేపట్టారని, పోడు భూముల విషయంలో కూడా భూసేకర ణ ప్రక్రియ కొనసాగుతుందని, ఉన్నతాధికారుల ఆదేశాలతోనే సురేష్‌ను అరెస్ట్ చేశామని తెలిపారు.

## కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర పరిశీలకులు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం ప్రభుత్వ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర పరిశీలకులు ఆర్ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా కళాశాలను పరిశీలించడం జరిగిందని విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని అధ్యాపకులు చొరవ చూపాలని విద్యార్థులు ఒక లక్ష్యంతో చదవాలని ఎదగాలని మరిన్ని సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.ఇ.ఓ పరశురాం అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ సందర్శించిన వేదం పాఠశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**వేదం పాఠశాల విద్యార్థులు లోకేశ్వరం లోని పోలీస్ స్టేషన్ సందర్శించడం జరిగింది.స్థానిక ఎస్సై జి.అశోక్,పోలీస్ సిబ్బంది నిర్వహించే విధి విధానాలను గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.నేటి బాలలు రేపటి పౌరులు కనుక మంచి ఉన్నత చదువులు చదివి దేశ భవిష్యత్తులో భాగస్వాములు కావాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సెల్ ఫోన్లను అనవసర విషయాలకు ఉపయోగించరాదని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేదం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దడిగే రమేష్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# నృసింహుడిని దర్శించుకున్న ఎమ్మెల్సీలు




**ప్రజాపక్షం / ధర్మపురి:** ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహా స్వామి వారిని గురువారం ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్‌లు దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన అతిథులకు దేవస్థానం అర్చకులు, అధికారులు మేళతాళాలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్సీలు తొలుత ప్రధానాలయం శ్రీ యోగానంద లక్ష్మి నృసింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేదపండితులు ఎమ్మెల్సీలను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ లు ఎమ్మెల్సీలను శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటం, ప్రసాదాన్ని అందించారు.

## ఈవ్ టీజింగ్,పోక్సో చట్టంపై అవగాహన సదస్సు..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**నిర్మల్ రూరల్ పోలీసులు మంజులాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈవ్ టీజింగ్,పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ లింబాద్రి మాట్లాడుతూ,విద్యార్థులు,పోలీసులు తెలిపిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని,ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పాఠశాల ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు.పోకిరీలు లేదా ఆకతాయిలు వేధిస్తే 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న సైబర్ మోసాలపై కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ లింబాద్రి హెచ్చరించారు.ఆపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ మాట్లాడుతూ,విద్యార్థులు పోలీసులు చెప్పినట్లు నడుచుకుని మంచి అలవాట్లను అలవర్చుకోవాలని,తద్వారా ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత,సంతోష్,రాజేందర్,చట్ల శ్రీనివాస్,సురేందర్,మోరే శ్రీనివాస్,మసియుద్దీన్,సత్తయ్య,ఆశా కిరణ్,విద్యారాణి,సునీత రాజ్ కుమార్,అలాగే పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు,సౌకర్యాలు కల్పించాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్..



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:**అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు,ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రతి అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు అనుకూలమైన,శుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని,పిల్లలు ఆనందంగా ఉండేలా కేంద్రాల్లో ఆకర్షణీయమైన పెయింటింగ్స్,ఆట బొమ్మలు ఉండేలా చూడాలని సూచించారు.సరైన లైటింగ్,నాణ్యమైన,రుచికరమైన ఆహారం,శుభ్రత,పచ్చదనం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు.వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సీడీపీఓలు నాగమణి,నాగల,సరిత,అంగన్వాడీల పర్యవేక్షకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

### ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రజినీకాంత్




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని గురువారం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, అధికారంలోకి వస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని గొప్పలు పలికారు కానీ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని అన్నారు. బకాయిలు విడుదల కాకడకపోవడం వల్ల బడ్జెట్ కళాశాలలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దాం అంటే కనీసం తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేని దుస్థితి ఏర్పడిందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చలర్ పోస్టుల భర్తీ, మౌలిక వసతులు కల్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీనవర్గ విద్యార్థులకు విద్యను దూరం చేయడం కోసం పాలిటెక్నిక్ విద్యలో 1000 ర్యాంకు వచ్చిన వారికే రియంబర్స్మెంట్ అందిస్తామని అనడం ఈ సరైన పద్ధతి కాదు చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రియంబర్స్మెంట్ అందించాలి. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్.కె.ఎన్.ఆర్ జూనియర్ కళాశాలలో అదనపు గదులు, మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు సరైన సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలి. బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ చందు, రాకేష్ , చంటి, నిఖిల్, అనూష, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

## సేవాగ్రాం ఆశ్రమంలో సేవ చేసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**మహారాష్ట్రలోని వర్ధలో గల సేవాగ్రాం మహాత్మా గాంధీ ఆశ్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నాలుగు రోజుల క్యాంపులో భాగంగా ఉదయం గోశాలలో శ్రమదానం నిర్వహించారు.ఆశ్రమ పరిసరాల చుట్టూ ఉన్న చెత్తను తొలగించారు.అనతరం మధ్యాహ్నం భోజన సమయంలో ఆశ్రమానికి వచ్చిన పర్యాటకులకు స్వయంగా భోజన సమయంలో ఆశ్రమానికి వచ్చిన పర్యాటకులకు ఆశ్రమానికి వచ్చిన పర్యాటకులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు.నూలు వడికే చక్రాన్ని తిప్పుతూ నూలు అద్దారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,స్వాతంత్ర్య సంగ్రామానికి సేవాగ్రాం ఆశ్రమం ఊపిరి పోసిందన్నారు.బాపూజీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ అహింసాయుత మార్గాన్ని అనుసరిస్తూ,బాపు చూపిన బాటలో నడవాలని పిలుపు నిచ్చారు.వీరితో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంక్షరెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయసాయి పాఠశాలలో బోనాల సందడి..



**ప్రజాపక్షం/కుంటాల:**మండలంకేంద్రంలోని విజయసాయి పాఠశాలలో గురువారం విద్యార్థులు,ఉపాధ్యాయులు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో భాగంగా విద్యార్థినులు తెలంగాణ సంస్కృతి,సంప్రదాయం ప్ర తిబి ంబించేలా బోనాలను అలంకరించి గ్రామ దేవతలకు సమర్పించారు.బోనాల పండగ విశిష్టత గురించి పిల్లలకు వివరించారు.ఈ సదర్భంగా ప్రిన్సిపల్ పంగెర స్వప్న మాట్లాడుతూ..తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని,ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పనులపై పరిశీలన...

**ప్రజాపక్షం/కుంటాల :**కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును గురువారం (ఎన్ఎల్ఎం) నేషనల్ లేవల్ మానిటరింగ్ టీమ్ గురువారం మండలంలోని ఓలా గ్రామంలో పర్యటించి ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పలు అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలపై అధ్యయనం చేసి పరిశీలించారు.ఉపాధి హామీ,సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన,ప్రధానమంత్రి ఆవాస్ యోజన,నేషనల్ పెన్షన్ స్కీం,ఇతర పథకాల అమలుపై లబ్ధిదారులతో మాట్లాడారు.ఎంపీడీవో అల్లాడి వనజ,ఎంపీఓ అబ్దుల్ రహీం,ఏఓ శ్రీనివాస్,ఏపీఓ గట్టుపల్లి శ్రీనివాస్,ఏపిఎం అశోక్,టి.ఏలు జైసింగ్,కార్తీక్,పంచాయతీ కార్యదర్శి యోగేష్,ఫీల్డ్ అసిస్టెంట్ వాణి తదితరులు పాల్గొన్నారు.